# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459

సంపుటి - 01 | సంచిక - 260 | హైదరాబాద్ | గురువారం | 06- 02 -2025 | పేజీలు - 6 | వెల.4/-

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

- పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ



**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి మిగతా 2లో..

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

- 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం



**హైదరాబాద్,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయన పై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో మిగతా 2లో..

## రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

- సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు
- క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు
- ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సహా పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమ తించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల మిగతా 2లో...

## కుల గణనలో పాల్గొనని వాళ్లు
# మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి



**హైదరాబాద్,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు మిగతా 2లో..

## హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్సల్టెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి




**హైదరాబాద్,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో మిగతా 2లో..

## అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

- అక్రమంగా ఉంటున్నారన్న కారణంగా 205మంది రాక
- ట్రంప్ ఆదేశాలతో సైనిక విమానంలో తరలింపు

2లో



## సంగారెడ్డిని డంపింగ్‌యార్డు చేసే కుట్ర


- జిహెచ్ఎంసి తీరుతో కలుషితం కానున్న గ్రామాలు
- తోణమే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే ఉద్యమం
- మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక



**హైదరాబాద్,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** సంగారెడ్డిని మరో జవహర్‌నగర్ డంపింగ్ యార్డుగా మార్చాలని కుట్ర జరుగుతోందని భాజపా మెదక్ ఎంపీ మిగతా 2లో..

## మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

- ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



**హైదరాబాద్,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు మిగతా 2లో...

## బిసి కులగణన సర్వే
# తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..



**హైదరాబాద్,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని మిగతా 2లో...

# బిసి కులగణన సర్వే తప్పుల తడక

మెదటి పేజీ తరువాయి

రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వ రూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయట పడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మిరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

## కుల గణనలో పాల్గొనని వాళ్లు
# మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

మెదటి పేజీ తరువాయి

సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

మెదటి పేజీ తరువాయి

తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

- కోటి రూపాయాల నజరానా ప్రకటన



హైదరాబాద్,ఫిబ్రవరి5(ప్రజాక్షేత్రం:

క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

మెదటి పేజీ తరువాయి

కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్‌స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మెయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించా రు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రా యాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్ల మంజూరీ రాష్ట్ర పరిధిలోనే ఉన్నందును ఆర్ / బీ డిపార్ట్ మెంట్ వేగంగా అనుమతులు మంజూరీ చేస్తుందని.. కాబట్టి వెంటనే సర్వే, టెండర్ పూర్వ పనులను ప్రారంభించాలని ఆదేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వపక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రూల్స్ పక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, సీఈ (అడ్మిన్) తిరుమల, సీఈ (స్టేట్ రోడ్స్) మోహన్ నాయక్, వివిధ జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లు ఇతర అధికారులు.

# అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(ప్రజాక్షేత్రం:

చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 205మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17.. బుధ వారం మధ్యాహ్నం పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగింది.

డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. వీరంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారిగా తెలుస్తోంది. అయితే, వీరిని అదుపులోకి తీసుకు నేందుకు స్వదేశంలో ఎలాంటి ఆదేశాలు లేవని సమా చారం. అవసరమైన తనిఖీల అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి బయటకు పంపించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు దిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని వివరించారు. అమెరికా హోంలాండ్ అధికారుల లెక్కల ప్రకా రం.. 20,407 మంది భారతీయుల వద్ద సరైన పత్రాలు లేనట్లు గుర్తించిన అధికారులు.. 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ నిర్బంధంలో ఉన్నారు. తొలివిడత లో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు. అక్రమవలస దారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు.

ఈ క్రమంలోనే ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియా లో ఉన్న 5,000 మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలిం చేందుకు పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే కొంతమందిని సైనిక విమానాల్లో గటేమాలా, పెరు, హోండూరస్ తదితర దేశాలకు తరలించింది.అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాల పట్ల ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.

# సంగారెడ్డిని డంపింగ్‌యార్డు చేసే కుట్ర

మెదటి పేజీ తరువాయి

రఘునందన్‌రావు ఆరోపించారు. సంగారెడ్డి రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ కలిసి అక్కడి భూములను కలుషి తం చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిశ్ర మల వ్యర్థాలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. జిన్నారం, పారా నగర్ గ్రామాలను డంపింగ్ యార్డులుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వమే చెత్తశుద్ధి కోసం 150 ఎకరాలు కేటాయించిందని అధికారులు చెబుతున్నా రని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పద్ధతుల్లో వ్యవహరిస్తోంద న్నారు. రాత్రికి రాత్రే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించా రు. సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధుల అక్రమ అరెస్టులను ఖండిస్తు న్నామన్నారు. పట్టణాల చెత్తను గ్రామాలకు తరలిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శుద్ధి పేరుతో నల్లవల్లి ఫారెస్ట్ లో రోజుకి వంద లారీల చెత్త పోసేందుకు జిహెచ్ఎంసి ప్లాన్ చేస్తుందని విమర్శించారు. నలవల్లిలో చెత్త శుద్ధి పనులు ఆప కుంటే అధికారులకు భౌతిక దాడులు తప్పవని జీహెచ్ఎంసీకి వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్, రంగా రెడ్డి అయిపోయింది ఇప్పుడు పఠాన్ చెరువు మీద పడ్డారా?. అని ప్రశ్నించారు. పట్నం చెత్తను ప్లలెలో వేస్తానంటే ఊరు కోబో మని హెచ్చరించారు. దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటున్నారని ఫైర్ అయ్యారు. పటాన్ చెరువు ప్రాంతం ఇప్పటికే కంపెనీలతో కలుషితం అయ్యిందన్నారు. 2015 లో అప్పటి ప్రభుత్వం దీనికి పర్మిషన్ ఇచ్చిందని రెవిన్యూ అధికారులు చెప్తున్నారు.అరెస్ట్ చేసిన నాయకులందరినీ వెంటనే విడుదల చేయాలి..

పచ్చని అడవుల్లో చెత్త వేసి భూములు కలుషితం చేస్తామంటే ఊరుకునేది లేదు. దీన్ని ఉపసంహరించు కోకుంటే నిరసనకు దిగుతాం. పోలీసులతో ప్రజలను బయట పెట్టి పను లు చేపట్టడం సరికాదు . పోలీస్ పహారాలో వేస్తున్న రోడ్లను.. చేస్తున్న పనులను వెంటనే ఆపాలి. లేదంటే ఇక్కడి నుంచి నేరుగా అక్కడికి బయల్దేరుతామని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

మెదటి పేజీ తరువాయి

విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మె?దట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వారికి షరతు లతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసా గుతున్న దృష్ట్యా పోలీసులకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయెద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.

# రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్



మెదటి పేజీ తరువాయి

సంఘం ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, దిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

మెదటి పేజీ తరువాయి

కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

# కేంద్రమంత్రుల వ్యాఖ్యలు దారుణం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(ప్రజాక్షేత్రం:

కేరళను నిరంతరం ఎగతాళి చేస్తున్న కేంద్ర సహాయ మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రానికి కి చెందిన వామపక్ష ఎంపీలు పార్లమెంటు ముందు నిరసన తెలిపారు. సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడానికి ఇష్టపడకపోతే, ఆయనను మంత్రిత్వ శాఖ నుండి తొలగించాలి. సీపీఐ-ఎం లోక్‌సభ నాయకుడు కె. రాధాకృష్ణన్, రాజ్యసభ ఉప నాయకుడు జాన్ బ్రిట్టాస్ నిరసనకు నాయకత్వం వహించారు. గిరిజన సంక్షేమ శాఖను అగ్రవర్ణాలకు ఇవ్వాలన్న సురేష్ గోపి వ్యాఖ్యను కూడా వామపక్ష ఎంపీలు నిరసించారు. కేరళ తరపున మాట్లాడాల్సిన కేంద్ర మంత్రులు నిరంతరం కేరళను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కె. రాధాకృష్ణన్ అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనపరిచే ప్రణాళికాబద్ధమైన చర్యలో కేరళకు చెందిన కేంద్ర మంత్రులు కుట్ర పన్నుతున్నారు. సురేష్ గోపి వ్యాఖ్య రాజ్యాంగ విరుద్ధమని రాజీనామా చేయాలని రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు.

# డబ్బులు ఉంటేనే డెలివరీకి రావాలి. లేకుంటే వెళ్లిపోవాలి

- డబ్బులు ఇస్తేనే డెలివరీ లేకుంటే రిఫర్ టు సంగారెడ్డి
- కొడుకు పుడితే రూ.5వేలు బిడ్డే పుడితే రూ.3వేలు ఇవ్వాల్సిందే డబ్బులు
- కొండాపూర్ ప్రభుత్వ హాస్పిటల్‌లో సంఘటన.
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు ఇబ్బందుల్లో రోగులు



**కొండాపూర్,ఫిబ్రవరి 05 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ కావాలి అంటే ఖచ్చితంగా డబ్బులు ఇవ్వాల్సిందని డెలివరీ వచ్చిన వారి దగ్గర నుండి అక్రమంగా రూ.3వేలు,, వసూళ్లు చేసిన సిస్టర్స్ అటెండర్స్ వారిపైన చర్య తీసుకోవాలని బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ఉన్న మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ కొండాపూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో గత మూడు రోజుల క్రితం డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డెలివరీ అయిన తర్వాత సిస్టర్స్ మరియు టెండర్స్ మాకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే వాళ్ల దగ్గర ఉన్న 2500 రూపాయలు ఇస్తే మాకు 2500 రూపాయలు మాకు వద్దు అనడంతో వాళ్ల మళ్లీ ఇంటికి పోయి మళ్లీ డబ్బులు తెచ్చి రూ.3వేలు ఇస్తేనే తప్ప బేబీని ఇవ్వడం జరిగింది జరిగిందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితి కొండాపూర్ మండల కేంద్రంలో ఏర్పడ్డదని అన్నారు అక్రమంగా రోగులనుండి డబ్బులు వసూలు చేస్తున్న సిస్టర్స్ పైన చర్య తీసుకోకుండా నిర్లక్ష్యంగా జిల్లా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు డబ్బులు ఇస్తేనే ఆరోజు బేబీని చూపించడం జరిగిందని అన్నారు డబ్బులు ఇవ్వకుంటే బేబీని చూపించలేని పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు డబ్బులు లేకనే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఇక్కడ ఉన్న సిస్టర్స్ అటెండర్లు డబ్బులు డిమాండ్ చేయడం ఏంటని అన్నారు పేదలు హాస్పిటల్లో పేదలు పోవాలి కానీ ఇక్కడ డబ్బులు ఉంటేనే పోవాల్సి వస్తుందని అన్నారు సిస్టర్స్ అటెండర్ నెల నెల జీతాలు వస్తున్నాయి కానీ కక్కుర్తి పడి డబ్బులుసులు తీసుకోవడం ఏంటని ఆయన అన్నారు.పేద ప్రజల నుండి అక్రమంగా బెదిరించి డబ్బులు వసూళ్లు చేసిన సిస్టర్ల,అటెండర్ లని ఉద్యోగం నుంచి తొలగించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.డబ్బులుంటే ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్తారు కానీ పేదవాళ్లే ప్రభుత్వాసుపత్రికి వస్తే డబ్బులు డిమాండ్ చేయడం ఏంటని అన్నారు కొడుకు పుడితే 5000 రూపాయలు బిడ్డే కొడితే 3000 రూపాయలు ఇవ్వాల్సిందని సిస్టర్స్ కొండాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో డిమాండ్ చేస్తున్న అయినా జిల్లా అధికారులు వాళ్లపైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు ఇలా డబ్బులు పేదల నుండి వసూళ్లు చేస్తున్న సిస్టర్స్ పైన చట్టపైన మన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య సీఐటీయూ మండల కార్యదర్శి బాబురావు సిపిఎం పార్టీ నాయకులు అర్జున్,అనిల్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో వాటర్ మ్యాన్స్,ఎలక్ట్రిషన్ లతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్




**భీంగల్,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):**

భీంగల్ పట్టణంలోనిపురపాలక కార్యాలయంలో బుధవారం వాటర్ మ్యాన్స్,ఎలక్ట్రిషన్ లతో మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ సమావేశం నిర్వహించడం జరిగింది. వాటర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచుకోవాలని,తప్పనిసరిగా వాటర్ ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ కలపాలని అన్నారు. వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సమయాపాలన పాటిస్తూ నీటిని వదలాలని అన్నారు.పట్టణంలో వాటర్ లీకేజీ లేకుండా చూడాలని వారిని ఆదేశించారు.అన్ని వార్డులలో వీధి దీపాల సమస్య లేకుండా చూడాలని ఎలక్ట్రిషన్ లను ఆదేశించారు.ఈ సమావేశంలో ఏఈ సుకుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్‌లో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రం ఆవిష్కరణ




**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర 92 వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ పోటీల క్రీడోత్సవాల కరపత్రం గ్రామ పెద్దల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ పెద్దలు కొందరు మాట్లాడుతూ క్రీడలు యువతకు ఎంతో ఆదర్శం అని యువతను చైతన్య పరిచేలా క్రీడలు నిర్వహించడం గ్రామానికి చాలా మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి,మాజీ చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, వెనుముల శంకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువతకు యువ నాయకుడు చిలకరాజు రాజు,సుక్క నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పగిళ్ల శీను, ఎస్.నరసింహ,బిజెపి జిల్లా నాయకులు భాస్కర, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 540 వ ఉర్సె షరీఫ్ ఊర్స్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాద్



**కొండాపూర్,ఫిబ్రవరి 05 (ప్రజాక్షేత్రం):**

గ్రామ మాజీ సర్పంచ్ ఫహీం ఆధ్వర్యంలో బుధవారం తో ముగిసిన 540 వ ఉర్సె షరీఫ్ ఊర్స్ ఉత్సవాలు అలియాబాద్ గ్రామంలో మూడు రోజుల నుండి 540 వ షరీఫ్ ఊర్స్ ఉత్సవాలు సర్పంచ్ ఫయీం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుమారుడు చింతా సాయినాథ్ పాల్గొని అల్లాహ్ కు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు పొందినారు. ఈ ఉర్సు కార్యక్రమం లో మండల నాయకులు,మ్యాకం విటల్, గోవర్ధన్ రెడ్డి, నసిరుద్దీన్,గ్రామ ఉపసర్పంచ్, పోచయ్య,గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెడ్ పి టి సి,ఎం పీ పీ, ఎ స్సీలకు అవకాశం కల్పించాలి

- బి.ఆర్.ఎస్ నాయకులు ఎర్రోళ్ల రవి



**కొండాపూర్,ఫిబ్రవరి 05 (ప్రజాక్షేత్రం):**

స్థానిక సంస్థల ఎన్నికల నగారత్వరలో వెలువడుతున్న సందర్భంగా కొండాపూర్ మండలంలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీ టీసీ ఎన్నికలకు ప్రధాన పార్టీలు పోటీకి సిద్ధమవుతున్నాయి. రిజర్వే షన్లు ఏ విధంగా ఉంటాయని అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు .జెడ్ పిటిసి, ఎంపీపీ, ఎస్సీలకు గత 20 సంవ త్సరాల నుండి అవకాశం రాలేదని ఈసారి కచ్చితంగా రెండు పదవులను ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల రవి బుధవారం డిమాండ్ చేశారు.త్వరలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలగకుండా రిజర్వేషన్లను చట్టబద్ధంగా చేపట్టాలని ఆయన కోరారు.

# చలో హైదరాబాద్

- తెలంగాణ ప్రజల్లో రేవంత్ రెడ్డి ఫెయిల్.
- ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- బిసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి ఝాన్సీ

**చేవెళ్ల,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఇంకెప్పుడు నెరవేరుస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇది ప్రజల పాలన,ప్రజలను ఇబ్బంది పెట్టే పాలన అని ప్రజలు గుస అవుతున్నారు.తెలంగాణ ప్రజల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యారు కావున ఈనెల ఫిబ్రవరి 20వ తారీఖున హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ



కరపత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జి ఝాన్సీ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు హామీల పరిష్కారం కై 20వ తారీకున తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది, ఇందిరమ్మ ఇండ్లు,లక్ష ఉద్యోగాలు,2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా పెంపు,ఆసరా పెన్షన్ల పెంపు, పోడు భూములకు పట్టాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, యువ వికాసం,రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు తదితర అనేక హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు.కావున ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వై గీత, బి రాములు,పి శ్రీనివాస్, బి మల్లేష్,బి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఉద్యాన మొక్కలు,వాటి సంరక్షణ భేష్!




- వనపర్తి జిల్లాకు గోల్డ్ గార్డెన్ బహుమతి.
- జిల్లా కలెక్టర్‌కు బహుమతి ప్రధానం చేసిన జిల్లా ఉద్యాన అధికారి.

**వనపర్తి,ఫిబ్రవరి 05 (ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లా సమీకృతకలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నాటిన ఉద్యానవన మొక్కలతో పాటు సంరక్షణ తీరు బాగుందని రాష్ట్ర ఉద్యానవన సంచాలకుల బృందం ప్రశంసించింది. కలెక్టరేట్ ప్రాంగణంలో పూల మొక్కలు,లాన్, బార్డర్ ప్లాంటేషన్, ఎడ్జ్, పాత్‌వే, అవెన్యూ ప్లాంటేషన్ వంటి 64 జాతులకు చెందిన 63, 257 మొక్కలను సందర్శించి తెలంగాణ రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాను మొదటి బహుమతికి ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 8వ గార్డెన్ ఫెస్టివల్ సమావేశంలో గోల్డ్ గార్డెన్ బహుమతిని జిల్లా ఉద్యాన శాఖ ఇన్చార్జి అధికారి అక్బర్‌కు అందజేశారు.ఆ తర్వాత జిల్లా ఉద్యానవన శాఖ ఇన్చార్జి అధికారి అక్బర్ వనపర్తి కలెక్టరేట్ కు చేరుకొని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని మర్యాదపూర్వకంగా కలిసి గోల్డ్ గార్డెన్ బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారుల కృషితో వనపర్తి జిల్లా ప్రథమబహుమతి అందు కోవడం సంతృప్తినిచ్చిందని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆనందం వ్యక్తం చేస్తూ ఉద్యానవన జిల్లా అధికారి అక్బర్‌ను అభినందించారు.

## వికారాబాద్ మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి:సిఐటియు




**వికారాబాద్ జిల్లా,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం ):**

మున్సిపల్ కార్మికులకు పెండింగ్ రెండు నెలల వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్ పెండింగ్ డబ్బులు,ఐడి కార్డులు ఇవ్వాలని,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటీ యు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని వాళ్లకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.గుర్తింపు కార్డులు అలాగే పెండింగ్ పీఎఫ్ సమస్య వెంటనే పరిష్కరించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనలు అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు లక్ష్మమ్మ,శాంతిబై, మహేష్ స్వప్న శాంతి బాయి అలవేలు రవి,లక్ష్మీ వెంకట లాలిబై జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి మతిభ్రమించింది

- ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి



**ఆర్మూర్, ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారు అని వినయ్ రెడ్డి అన్నారు.కొన్ని రోజులుగా ముస్లింలను తిడుతూ ఇప్పుడు ముస్లింల మద్దతు తీసుకుంటున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు.ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టడం నీ తరం కాదని అన్నారు.ఎస్సీ వర్గీకరణ,బిసి కులగనన,చేసిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి రాకేష్ రెడ్డికి మతిభ్రమించినట్టు భావిస్తున్నామని తెలిపారు.రోజుకో మాట పూటకు అబద్ధం మాట్లాడే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే రాకేష్ రెడ్డి అని గుర్తు చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం మానేసి కులచిచ్చు,మతసిచ్చు,పెట్టే విధంగా మాట్లాడడం రాకేష్ రెడ్డికి అలవాటనని వినయ్ రెడ్డి చెప్పుకొచ్చారు.ఇప్పటికైనా సైకాలజిస్ట్‌కు చూయించుకుని ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎన్నికల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాలు సాధిస్తుందని తెలియజేశారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

## - సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ



చండూరు,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ అన్నారు.గురువారం చండూరు మండల కేంద్రంలో పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ నిరసనగా సిఐటి యు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియ జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పార్లమెంట్లో ప్రవే శపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు.ఈ బడ్జెట్ ఆదానీ,అంబానీలకు మేలు చేసే విధంగా ఉందని, ఆర్ఎస్ఎస్,కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను,బడ్జెట్ ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి మోడీ ప్రభుత్వం దిగజారిందని ఆయన అన్నారు.ఈ బడ్జెట్లోవిద్య,వైద్యంపై బడ్జెట్లో కేటాయింపులు జరగలేదని, అత్యధికంగాపేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టిందనివారు ఆరో పించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు, కూటమి భాగస్వామ్య పక్షాల రాష్ట్రాలకు బడ్జెట్లో కేటాయింపులు తప్ప మిగతా రాష్ట్రాలకుకేటాయిం చలేదని, బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నదని, ఇంకా అదనంగా పెంచలేదని సంవత్సరానికి 200 పనిది నాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయలు ఇవ్వాలనిఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపైన కనీస మద్దతు ధర పైన రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల పోరాటం చేస్తున్న రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వంవిఫల మైందన్నారు.ఒక దేశ ప్రధానిఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్ర అని అర్థమైతుందన్నారు. హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగు ఐదు గంటల సమయం పడుతుందని అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలి తెలుగు ప్రజలు కొట్లాడుతున్న ఆ ఊసే బడ్జెట్లో ఎత్తలేదని,మరి బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకో వాలనిఆయన అన్నారు.కేంద్ర మంత్రినిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మోకారిల్లె బడ్జెట్ లా ఉందని, విద్య వైద్యాన్ని విస్మరించారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,రైతు సంఘం నాయకులుఈరటి వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బల్లెం స్వామి,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు,నల్లగంటి లింగ స్వామి, బి పంగి నాగర రేణుక,రజిత,ఎల్లమ్మ,యాదయ్య, రామ చంద్రం,నరసింహ, రాము,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, నగేష్,దితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం కుల ఎన్నికలలో 11 ఓట్ల మెజారిటీ



గట్టుపల్,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):

సానుభూతిపరుడు డివైఎఫ్ఐ మాజీ నాయకులు ఇటీవల గట్టుప్పల గ్రామంలో కురుమ సంఘం కుల ఎన్నికలలో 11 ఓట్ల మెజారిటీతో గెలిచిన కుండే సత్తయ్యకు చిరు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం నల్గొండ జిల్లా సెక్రెటరీ సభ్యులు బండ శ్రీశైలం,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, సిపిఎం మండల సెక్రటేరియట్ సభ్యులు కర్నాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లెంల గ్రామంలో చదువుల తల్లి సరస్వతీ విగ్రహానికి శంకుస్థాపన



చండూరు,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):

పుల్లెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతీ విగ్రహానికి దాతైనా శ్రీ లోక వెంకటేశ్వర్లు సహకారంతో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీమతి ఆర్ సరస్వతీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడమైనది.ఈ సందర్భంగా సహకరించిన దాతకు పాఠశాల సిబ్బంది,గ్రామ యువకులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బొడ్డు సతీష్ గౌడ్,పిన్నింటి నరేందర్ రెడ్డి, చెరుకు శివ గౌడ్,కొడతం కిరణ్ కుమార్ రెడ్డి,ఇరిగి శివ కుమార్,ముక్కాముల రాజు, పోలె సురేష్,పాఠశాల సిబ్బంది లక్ష్మీనారాయణ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం మండల అధ్యక్షులుగా సూర ప్రభాకర్

వనపర్తి,ఫిబ్రవరి 05 (ప్రజాక్షేత్రం):



పెద్దమందడి మండల సగర (ఉప్పర) సంఘం అధ్యక్షులుగా సూర ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం మండల కేంద్రంలోని సగర సంఘం భవనంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గానికి మాజీ అధ్యక్షులు రాధాకృష్ణ నేతృత్వం వహించారు.ఈ మేరకు నూతన అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షుడిగా విష్ణు సాగర్ ను నియమించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉప్పర కులస్తులకు తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆవుల రాజు,సూర శ్రీనివాసులు,గోపాల్,లోకేష్, కుడుకుంట్ల రవి, రామ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సెల్ ఫోన్లు అప్పగింత

పెద్దేముల్ ఫిబ్రవరి 5(ప్రజాక్షేత్రం):

గత ఐదు నెలల క్రితం వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు, తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా.. పోలీసులు తమ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న ఫోన్లను రాబట్టి.. బాధితులకు బుధవారం ఎస్సై శ్రీధర్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టు కున్నట్లయితే, సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో తమ దగ్గర ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న మొబైల్ ను తిరిగి బాధితులకు అప్పగిస్తామని ఆయన వెల్లడించారు. గత నాలుగు, ఐదు నెలల క్రితం మదనంతాపూర్, బుద్ధారం, ఆడికిచర్ల గ్రామాల చెందిన తార్య నాయక్, నర్సింలు, బందేప్ప అనే వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకోగా, స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోగొట్టుకున్న మొబైల్ లను వెతికి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.







# మానవత్వం చాటుకున్న చేవెళ్ల మాజీ సర్పంచ్

- బిమనసున్న మహారాజులు శైలజ ఆగి రెడ్డి
- బికమ్మట యాదయ్య కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేత.
- బిచేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి.



చేవెళ్ల,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):

చేవెళ్ల మండల పరిధి కమ్మెట గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదయ్య కు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. వైద్యం కోసం తన యావదాస్తిని తాకట్టు పెట్టి చూయించుకున్న పూర్తిగా నయం కాకపోవడంతో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డిలను కలవగా ఆయన వెంబడి వాళ్ళ పరిస్థితిని చూసి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు.చేవెళ్ల గ్రామంలో ప్రజలంతా కోరుకునే నాయకుడు శైలజ ఆగిరెడ్డినే వీళ్లకు కులానితో మతానితో సంబంధం లేకుండా మనం మనుషులం అని గుర్తుంచుకొని ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంబడి స్పందించే గుణం వారికుంది అని చేవెళ్ల ప్రజలు తెలుపుతున్నారు.నిశ్శబ్దమైన మనస్సు మీకు కావలసిందల్లా. మీ మనస్సు నిశ్శబ్దంగా ఉన్న తర్వాత మిగతా వన్నీ సరిగ్గా జరుగుతాయి. సూర్యుడు ఉదయిస్తున్నప్పుడు ప్రపంచాన్ని చురుగ్గా చేసే విధంగా,స్వీయ-అవగాహన మనస్సు లోని మార్పులను ప్రభావితం చేస్తుంది. ప్రశాంతమైన మరియు స్థిరమైన స్వీయ-అవగాహన వెలుగులో, అంతర్గత శక్తులు మేల్కొని మీ వైపు నుండి ప్రయత్నం లేకుండానే అద్భుతాలు చేస్తాయి. ఇటువంటి మనసున్న నాయకుడు ఇంకెందరో రావాలని చేవెళ్ల ప్రాంత ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

# బంగారం ధరలు పరుగు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి5ప్రజాక్షేత్రం:

బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారంధరలుఆరురోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి. జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86, 240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరి గింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమ నార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది.

## సైన్స్ ఫెయిర్‌లు సృజనాత్మక శక్తిని వెలికి తీసే జ్ఞాన బండారాలు

- డీఈవో అబ్దుల్ ఘని



వనపర్తి,ఫిబ్రవరి 05 (ప్రజాక్షేత్రం):

సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసే జ్ఞాన భాండాగారాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు.జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి.ఈ మూడు రోజుల పాటు ఎంతోమంది విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫెయిర్ కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు.చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు. విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరిని అభినందించా రు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం,శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వలిగొండలో బగ్గుమన్న మాల మహానాడు



వలిగొండ,ఫిబ్రవరి 05 (ప్రజాక్షేత్రం):

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి,మండల అధ్యక్షులు కూచి మల్ల నాగేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా నాగేశ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని,వర్గీకరణ తప్పుడు తడకగా ఉందని మాలలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు.ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించు కోకపోతే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించా రు.మాల మంత్రులు,ఎమ్మెల్యేలు, నాయకులు వర్గీకరణ విషయములో ప్రశ్నించకపోవడం సిగ్గుచేటని అన్నారు.నాగేష్ పిలుపుతో పలు గ్రామాల నుండి మాల మహానాడు కార్యకర్తలు తరలివచ్చి రాస్తారోకో చేపట్టారు పలు వాహనాలు నిలిచిపోయాయి.రాష్ట్ర ప్రభుత్వంపై పలు నినాదాలు చేశారు. లక్షలాది మాలలకు మాల ఉప కులాలకు తీరని అన్యాయం చేశారని అన్నా రు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు నీలం నరేందర్, ఉపాధ్య క్షులు బుంగ శేఖర్,ప్రధాన కార్యదర్శి కాశి మల్ల శేఖర్,చలిచీమల కృష్ణ, కట్ట సురేష్,వలమల్ల బిక్షపతి. గోపరాజు పల్లి జైభీమ్ సేన అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చారిత్రాత్మక ఘటం

- సీఎం కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుష్పాక శంకర్

చండూరు ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం)



గౌరవ శ్రీ పద్మభూషణ్ మందకృష్ణ మాది గ ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరు గని పోరాటం చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు భాగంగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఎస్సీ వర్గీకరణ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ధన్య వాదాలు తెలియజేస్తున్నాము అదే విధంగా మంత్రివర్గానికి తెలంగాణ శాసనసభకు తెలంగాణ శాసన మండల కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదా లు తెలియజేస్తున్నాము బుషిపాక శంకర్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు

## ముద్రగడను కలసిన మాజీ మంత్రులు



కిర్లంపూడి,ఫిబ్రవరి 5 (ప్రజాక్షేత్రం):

కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ముద్రగడ ఇంటిపై జరిగిన సంఘటన పై వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభం ను మాజీ మంత్రులు కొట్టు సత్య నారాయణ,పేర్ని నాని,అంబటి రాంబాబులు ముద్రగడ ను కలిసి సంఘీ భావం తెలిపారు.ఘటన వివరాలు అడిగి తెలుసుకుని జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని కూటమి ప్రభుత్వం ఇటువంటి డైవర్షన్ రాజకీయా లు కట్టి పెట్టి మాటల్లో చూపిస్తున్న అభివృద్ధిని కార్యచరణ జరిపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇటు వంటి తాటకు చప్పుళ్ళకు వై ఎస్ ఆర్ సి పి నేతలు భయపడరని వైఎస్ఆర్సిపి పార్టీకి పొత్తులతో పని లేకుండా సింగిల్‌గా ప్రజల లోకి వెళ్లే సత్తా ఉందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. ప్రతిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు వచ్చిన వైసిపి మాజీ మంత్రులను కార్యకర్తలను పార్టీ శ్రేణులను సాదరంగా ఆహ్వానించారు.

## బడుగు బలహీనవర్గాల ప్రజలకు చేస్తున్న సేవలోనే సంతృప్తి!...

- దక్షిణ ఎమ్మెల్యే వంశీ.



**విశాఖపట్నం తూర్పు,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):**

పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేసిన సేవలోనే తనకు మంచి సంతృప్తి దొరుకుతుందని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీ కృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం శివాజిలో జరిగిన తన జన్మదినోత్సవ కార్యక్రమంలో అభిమానుల ఆనందోత్సాహాల మధ్య ఆయన కేక్ కట్ చేసిన అనంతరం ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న విశాఖ దక్షిణ నియోజక వర్గంలోని పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు చేస్తున్న సేవతోనే తనకు మంచి ఆనందం, సంతృప్తి ఉందన్నారు.తనను అభిమానించి ఆదరించే నాయకులు కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు.ఈ జన్మదిన వేడుకల్లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్, లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్, విజయశ్రీ బ్లడ్ సెంటర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ డొనేషన్,లయన్స్ బ్లడ్ సెంటర్ తదితర బ్లడ్ డొనేషన్ సెంటర్స్ సహకారంతో వంశీ అభిమానులు రక్త దానం చేసారు.ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల ప్రసాద్, శ్రీనివాస్ తదితర జనసేన నాయకులు, ఆళ్ళ లీలావతి,పెద్దిసెట్టి ఉషశ్రీ, ఉరుకూటి నారాయణరావు, కందుల నాగరాజు తదితర జివిఎంసి కార్పొరేటర్లు, గొలగాని పోలారావు,చిన్నిపిల్లి నరేంద్ర తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## "పూడిమడక వద్ద ఫిషింగ్ హార్బర్ నిర్మాణం సకాలంలో పూర్తి" డాక్టర్ సి.ఎం. రమేష్



**అనకాపల్లి,ఫిబ్రవరి 05(ప్రజాక్షేత్రం):**

గత డిసెంబర్‌లో జరిగిన శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో రూల్ 377 అంశం క్రింద అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం.రమేష్ పూడిమడక వద్ద ఫిషింగ్ హార్బర్ ను సకాలంలో పూర్తి చేయాలని లోక్‌సభలో చర్చించిన అంశంపై స్పందిస్తూ కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, వాటర్వేస్ మంత్రి లేఖ వ్రాశారు. పూడిమడక వద్ద మత్స్య ప్రాజెక్టు సకాలంలో అభివృద్ధి చేస్తే ఆర్థిక అవకాశాలు పెరగడంతోపాటు,ఆహార భద్రత మెరుగుపడి,సామాజిక సాధికారతను పెంపొందించి తీర ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది అని శ్రీ రమేష్ అన్నారు. సాగర మాల పథకం క్రింద సముద్రతీర ప్రాంత ప్రజల అభివృద్ధికి కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్,జలమార్గాల శాఖ అన్నివిధాల సహయ సహకారాలు అందిస్తుంది అని, అక్కడి ప్రజల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి శ్రీ సర్బానంద సోనొవాల్ తన లేఖలో ప్రస్తావించారు.కేంద్ర మత్స్య శాఖ,అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి సాగరమాల పథకం కింద చేపట్టిన అనకాపల్లి జిల్లాలోని పూడిమడక ఫిషింగ్ హార్బర్ ప్రాజెక్టు కు సాగర్ మాల మార్గదర్శకాలకు అనుగుణంగా ఇప్పటికే నలభై కోట్ల రూపాయల ఆర్థిక నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసిందని,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తదుపరి అభ్యర్థనల వచ్చిన తరువాత అవసరమైన చర్యలను తీసుకుని ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని సముద్ర తీర సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిరంతర మద్దతుకు,విలువైన సూచనలకు ఎంపీ శ్రీ రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## మరిదిని చంపిన వదిన..!

- 24 గంటల్లో కేసులు చేదించిన పోలీసులు.
- నలుగురు వ్యక్తులను రిమాండ్‌కు తరలింపు.
- ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడించిన డిఎస్పీ బాలకృష్ణారెడ్డి.




**బషీరాబాద్ ఫిబ్రవరి 5(ప్రజాక్షేత్రం):**

బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గా గ్రామంలో మంగళవారం జరిగిన హత్య కేసును పోలీసులు చేదించారు. డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నవలగా గ్రామానికి చెందిన సుగుణమ్మ తన మరిది మాల శామప్పతో ఇంటి స్థలం విషయంలో నిత్యం గొడవపడేది. గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి సమాధాహించిన గొడవ అక్కడితో ఆగాలేదు. నిత్యం నా పైన గొడవ పడుతున్నాడని తన మరిది అయినా శామప్పను ఎలాగైనా వదిలించుకోవాలి, చంపాలని వదినే సుగుణమ్మ ఓ నిర్ణయానికి వచ్చింది. ఈ క్రమంలో నవాల్గా గ్రామానికి చెందిన విజయ్, విశ్వనాథ్, శివకుమార్‌ల సహాయం కోరింది. శామప్పను చంపితే మీకు 50, 000 ఇస్తానని ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు 50 వేలకు శామప్ప ను ఎలాగైనా చంపుతామని సుగుణమ్మ దగ్గర అడ్వాన్సా పదివేల రూపా యలు తీసుకున్నట్లు నిందితుల ముగ్గురు వెల్లడించారు. ఈ క్రమంలో పార్టీ చేసుకుందామని శామప్పను నమ్మించి, శామప్పతో కలిసి మద్యం సేవించారు. అనంతరం ముగ్గురు కలిసి శ్యామప్పను గట్టిగా కొట్టడంతో ముక్కు చెవుల నుండి రక్తం కారింది. అదే సమయంలో గొంతు నులిమి హత్య చేసి.. రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు రోడ్డు పక్కనే పడవేసి వెళ్లినట్లు నింది తులు ఒప్పుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నలుగురు నిందితులు సుగుణమ్మ, విజయ్, విశ్వనాథ్, శివకుమార్‌లను జైలుకు పంపినట్లు తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి వెల్లడించారు. చిన్నచిన్న తగాదాలకు ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని, శాంతియుతంగా మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని ప్రజలకు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అంటే చేతల ప్రభుత్వం

- బీఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేసింది.
- దశలవారీగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాము.
- ఎస్సీ వర్గీకరణ ఓ చారిత్రాత్మక ఘట్టం.
- బీసీల రిజర్వేషన్ శాతం 42కు పెంచడం హర్షనీయం... టిపిసిసి కార్యదర్శి ధారాసింగ్.
- పెద్దేముల్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.






**పెద్దేముల్ ఫిబ్రవరి 5(ప్రజాక్షేత్రం):**


కాంగ్రెస్ పార్టీ అంటే మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని టిపిసిసి కార్యదర్శి ధారాసింగ్ పేర్కొన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలో, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తాము అని నిన్న శాసనసభలో సీఎం ప్రకటించడంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి వర్గీకరణ ప్రక్రియను అమలుపరచడం ఓ చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ చేపట్ట లేకపోయిందని వ్యాఖ్యానించారు. దళితులకు మూడెకరాల భూమి, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని కలబొల్లి మాటలు చెప్పి 10 సంవత్సరాల కాలం పాటు దళితులను మోసం చేసుకుంటూ వచ్చి ,చివరకు మాటలతో సరిపెట్టుకున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని దుయ్యబట్టారు. అదేవిధంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరుస్తుంది. పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుంది. ఎవరు కూడా ఆందోళన చెందొద్దు, అధైర్య పడొద్దు. ఇప్పటికే ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలపరుస్తూ వచ్చింది. ఇంకా చాలా సమయం ఉంది, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దారాసింగ్, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్, వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభరాణి, తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంఖ నరసింహులు,పెద్దెముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, తట్టేపల్లి ఏఎంసి డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, కోటపల్లి ఏఎంసి డైరెక్టర్ ఇక్బాల్, మాజీ సర్పంచ్ బాలప్ప, మాజీ కో-ఆప్షన్ సభ్యులు నసీర్, గోపాలకృష్ణ, ఆనందచారి, బుద్ధారం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఫయాజ్, బుద్ధారం గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల పెంటప్ప, షబ్బీర్, సాయిబాబా,అంజిలప్ప, సామెల్, చందు, తిమ్మాన్పల్లి సంజీవ్, భీమప్ప, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

- బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
- చారిత్రాత్మకఘట్టానికి వేదికైనా అసెంబ్లీ
- ప్రజల సహకారం ఉంటే విజయాల పరంపర కొనసాగుతుంది.
- ప్రతిపక్షాల మాటలు విని మోసపోవద్దు.
- బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్ వెల్లడి.

**బషీరాబాద్ ఫిబ్రవరి 5 (ప్రజాక్షేత్రం)**

బషీరాబాద్ మండలంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బుధవారం మండల అధ్యక్షుడు కలాల్ నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల గణనతో బీసీలకు సంపూర్ణ న్యాయం జరిగిందని,బీసీల హక్కుల సాధనలో బలహీన వర్గాల ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి పేరు చరిత్రలో నిలుస్తుందని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం దేశ బిసి కుల గణనకు మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు. కేంద్ర ఉన్నత న్యాయస్థానం





ఆదేశాలను అనుసరించి షెడ్యూల్ కులాలకు సంబంధించి కూడా వర్గీకరణ జరుపుటకు కమిటీని నియమించిందని, వర్గీకరణ కూడా త్వరలోనే అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నూటికి నూరు శాతం అమలు చేస్తుందని.. ఇప్పటికే నాలుగు గ్యారంటీలు విజయవంతంగా అమలు చేసిందని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ప్రతిపక్షాల మాటలు విని ప్రజలు మోసపోవద్దని, అనవసరమైన బురదను చల్లడమే ప్రతిపక్షాల పని అని అనవసర రాద్ధాంతాలు రాష్ట్రానికి కీడు చేస్తాయి తప్ప న్యాయం చేయలేవు అని ప్రతిపక్షాల మీద నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి పనులను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఈ విషయాలన్నింటినీ ప్రజలు గమనించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం ఎవరు కూడా వదంతులు నమ్మొద్దని, మంచి చేసే ప్రభుత్వాలకు మీ ఓటుతో సమాధానం చెప్పాలని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో బలహీన వర్గాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ క్రమంలోసామాజిక న్యాయం, సమన్యాయ పాలన తెలంగాణ ప్రజలకు అందాలని దానికి ప్రజలందరూ సహకరించాలని మీ సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మరెన్నో చారిత్రాత్మక విజయాల పరంపర కొనసాగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ మహారాజ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ సతీష్, డైరెక్టర్లు మునీర్, నరేష్, సత్యానందం, వి నరేష్. జిల్లా సెక్రెటరీ అనిల్ కుమార్,సిద్ధార్థ పవన్ టాకూర్, నరేష్ , మాజీ ఎంపిటిసి సాయిలు గౌడ్, పీకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆహార కల్తీ మహమ్మారి పై అంగన్వాడి కేంద్రాల్లో చైతన్య సదస్సు

- తల్లిదండ్రులలో అవగాహన కల్పించిన వినియోదారుల ఆర్మూర్ డివిజన్ కమిటీ

**ఆర్మూర్, ఫిబ్రవరి05(ప్రజాక్షేత్రం)**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపెల్లి అనిల్,జిల్లా ఉపాధ్యక్షుడు రాజుల రామనాథం ల ఆద్వర్యంలో ఆర్మూర్ అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ - అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశము పై చైతన్య సదస్సు జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు.ఉప్పు,పప్పులు, వంటనూనెలు మొదలు కొని వివిధ




రకాల అయోడిన్ ఉప్పులు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడం,క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతున్నదని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు.ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే,ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్ పై ముద్రించాలని తెలిపారు.కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి,చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు రాజుల రామనాథం, ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు పొడపల్లి అనిల్,రూరల్ ఇంచార్జ్ కార్యదర్శులు యాటకర్ల దేవేష్,అంగన్వాడీ సూపర్వైజర్లు నళిని పాల్గొన్నారు.




గురువారం 06 ఫిబ్రవరి 2025

ప్రజాక్షేత్రం

## త్వరలో ప్రేక్షకుల ముందుకు
# మంగళవారం-2



గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసు కుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసు కుందా మని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటా రు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.

## పెళ్లైన రెండు నెలలకే
# భర్తకు కీర్తిసురేష్ షాక్



హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు. అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.

# ఒక్క కిస్ కోసం 37 టేక్‌లు



సినిమా కోసం నటీనటులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఎవరికి వారు తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలనే తాపత్రయంతో ప్రతి షాక్ కోసం ఎంతో శ్రమిస్తూ ఉంటారు. మూవీ విషయానికి వస్తే యాక్షన్ సీన్స్, సాంగ్స్ ఒక ఎత్తు అయితే.. రొమాంటిక్ సీన్స్ మరో ఎత్తు. ప్రెజెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ సినిమాపై ఎంత ఎఫెక్ట్ చూపిస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఇక నటీనటులు కూడా రొమాంటిక్ సీన్స్ విషయాల్లో కొంచెం అప్డేట్ అవుతూనే ఉంటున్నారు. ఒకప్పుడు రొమాన్స్ అంటే పూలు, కొండలు, పక్షులు ఇలా చూపించేవారు. కానీ ఇప్పుడు ముద్దు సీన్లలో కూడా రెచ్చిపోయి నటించేస్తున్నారు. అయితే ఓ యంగ్ స్టార్ హీరో మాత్రం ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అతనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్. కార్తీక ఆర్యన్ నటించిన సినిమాల్లో కాంచీ ది అన్‌బ్రేకబుల్ అనే మూవీ ఒకటి. మిష్టి ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది. సుభాష్ ఘాయ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2014లో రిలీజ్ అయ్యింది. దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, రిషి కపూర్ కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో ఈ మూవీ విషేశాల గురించి నోరువిప్పాడు. కాంచీ మూవీ షూటింగ్ లోని ఓ ముద్దు సీన్ కోసం బాగా ఇబ్బందిపడ్డానని కార్తీక ఆర్యన్ చెప్పారు. డైరెక్టర్ ప్యాషనేట్ కిస్ కావాలని చెప్పారట.. కానీ తనకు కిస్ సీన్స్ లో యాక్ట్ చేసిన అనుభవం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్నానని తెలిపారు. సీన్ విషయంలో డైరెక్టర్ కాంప్రమైజ్ కాకపోవడంతో.. ఆ ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఒకానొక సిచ్యుయేషన్ లో.. డైరెక్టర్ ని ముద్దు ఎలా పెట్టాలో కాస్త చూపిస్తారా అని అడగాలని కూడా అనుకున్నానాన్నారు. అంతే కాకుండా కిస్సింగ్ సీన్‌లో మిష్టి కావాలనే తప్పులు చేసి ఉండొచ్చని కార్తీక్ సరదాగా జోక్ చేశారు. ఇక ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ నటించిన సోనుకే టిటుకి స్వీటీ, లుకా చుప్పి, భూల్ భులయ్యా 2 లాంటి చిత్రాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో.

# కొంపముంచుతున్న ఏఐ



వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330